# వైసీపీ నాయకుడు ప్రతాప్ రెడ్డి

### - పరామర్శించిన వైఎస్ మనోహర్ రెడ్డి



పులివెందుల కదిలించే వార్త జులై 29

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని యర్రంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు ప్రతాప్ రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం బుధవారం స్వగృహానికి చేరుకున్నారు ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న పులివెందుల మున్సిపల్ వైకాపా ఇన్‌చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైసీపీ పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ ప్రతాప్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ప్రమాదం గల కారణాలను అడిగి తెలుసుకుని, ఆరోగ్య పరిస్థితిని విచారించారు. త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సంగమేశ్వర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# చాతుర్మాస వ్రత దీక్ష పారాయణం



లింగాల కదిలించే వార్త జూలై 29

లింగాలమండలం వెలిదండ్ల దేవర కోనకోన హరి హర క్షేత్రం లో బుదవారం శ్రీ చాతుర్మాస వ్రత దీక్ష పారాయణం తో ప్రారంభ మైంది నవంబర్ 24 వతేది కార్తీక పౌర్ణమి వరకు అనగా 4 నెలలు 120 రోజుల దాకా ఈ కార్యక్రమం పరిసర గ్రామాల దాతలు భక్తుల సహాయ సహ కారం లతో వ్రతదీక్ష కొనసాగ నున్నది. వెలిదండ్ల దేవర కోన హరిహరక్షేత్ర భాగవత భక్త సమాజం నిర్వ హన లో దాతల సహకారం లతో విజయ వంతంగా కొన సాగు తోంది4 నెల పాటు జరగ నున్న ఈ కార్యక్రమం లో భాగవత పండితులు భక్తులు పాల్గొని శ్రీ కృష్ణ పరమాత్మ నీ కృపకు పాత్రులు కావాలని సమాజం కార్యవర్గం మరియు పరిసర గ్రామాల పెద్దలు కోరారు కార్య క్రమం లోదేవర కోన హరి హర క్షేత్రం భాగవత భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు వెన్నపూస నారాయణ రెడ్డిసమాజం అధ్యక్షులుసరిబాల వెంకట నారాయణరెడ్డి రాయల సీమ భాగవత భక్తసమాజం కన్వీనర్ యాగంటి బాలకృష్ణారెడ్డి కామ సముద్రం వీరాంజనేయరెడ్డి తాటిరెడ్డి పల్లి వీరనాగిరెడి రామచంద్రారెడ్డి వెలిదండ్ల వేణుతర్ల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# హరహర పుత్రునికి ప్రత్యేక పూజలు



పులివెందుల కదిలించే వార్త

అర్బన్ జులై 29 పులివెందుల పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయాస్తమ ఆలయ వ్యవస్థాపకులు గురు స్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం,సహస్రనామార్చన, బిల్వ అర్చన,అష్టోత్ర శతనామావళి,తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు.ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రంలో విశేష పూజలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంకాల సమయాన భజన కార్యక్రమాలు భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిది

### - గాలి హరిప్రసాద్

### - సుబ్రహ్మణ్యస్వామి ఆలయ కళ్యాణ వేదిక నిర్మాణానికి రూ.30 వేల విరాళం అందజేసిన ఎన్నారై సుభాష్



వేంపల్లె (కదిలించే వార్త) జులై 29:

ఆలయాల అభివృద్ధిలో దాతల సహకారం ఎంతో విలువైనదని, వారి ఔదార్యాన్ని ఎప్పటికీ మరువలేమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు.వేంపల్లి గాండ్ల వీధిలో వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో తన చిన్ననాటి స్నేహితుడు, ప్రస్తుతం అమెరికాలో స్థిరపడిన ప్రవాస భారతీయుడు తొండమనాటి సుభాష్‌తో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణోత్సవాల కోసం నిర్మించనున్న వేదిక నిర్మాణానికి తన వంతు సహాయంగా సుభాష్ రూ.30 వేల నగదు విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ విదేశాల్లో స్థిరపడినా భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, సంప్రదాయాల పట్ల మమకారం చూపుతూ సొంత ఊరి ఆలయ అభివృద్ధికి చేయూతనివ్వడం అభినందనీయమని కొనియాడారు. సముద్రాలు దాటి వెళ్లినా స్వగ్రామాన్ని, మన సంస్కృతిని మరవకుండా ఆదరించడం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, రంగారెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవియాదవ్, నాయకులు సురేష్, జయప్రకాశ్ రెడ్డి, అంజి నాయక్, ఆలయ వంశపారంపర్య అర్చకులు శేషగిరిరావు, ఆలయ ప్రతినిధి సింగనమల సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యే నిజమైన విద్య

### - శ్రీ చైతన్య హైస్కూల్‌లో గురుపౌర్ణమి సందర్భంగా ఆధ్యాత్మిక విద్యా శిక్షణ ప్రారంభం

### -- ధ్యానం, నైతిక విలువలతో విద్యార్థుల సమగ్ర వికాసానికి కృషి



వేంపల్లె (కదిలించే వార్త) జూలై 29 :

గురుపౌర్ణమి సందర్భంగా వేంపల్లె లోని శ్రీ చైతన్య హైస్కూల్‌లో రెండు రోజుల ఆధ్యాత్మిక విద్యా శిక్షణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సేవాభావం పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమం ప్రారంభంలో "గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః..." శ్లోకంతో అతిథులకు స్వాగతం పలికి, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన బ్యాంక్ ఆఫ్ బరోడా రిటైర్డ్ సీనియర్ మేనేజర్, పిరమిడ్ జ్ఞాన దీప్తి స్పిరిచువల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ, గురువు జీవితానికి మార్గదర్శి అని పేర్కొన్నారు. ప్రతిరోజూ ధ్యానం చేయడం ద్వారా ఏకాగ్రత, మానసిక ప్రశాంతత పెరిగి విద్యార్థులు చదువుతో పాటు జీవితంలోనూ ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని చెప్పారు. తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవం, సమయపాలన, మంచి అలవాట్లు ప్రతి విద్యార్థి అలవరచుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ, ఆధునిక విద్యతో పాటు భారతీయ సంస్కృతి, నైతిక విలువలు, క్రమశిక్షణ కూడా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో అవసరమని అన్నారు. విలువలతో కూడిన విద్యే నిజమైన విద్య అని పేర్కొంటూ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు శ్రీ చైతన్య హైస్కూల్‌లో ఇలాంటి విలువల ఆధారిత కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు లక్కు ప్రేమానందరెడ్డి, మనోహర్ రెడ్డి, కిషోర్, నాయుడు, దస్తగిరి భాష, రామయ్య, వేణు పాల్గొని ధ్యానం, ఆధ్యాత్మిక విలువల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రత్యేక అతిథులుగా ఇంద్రమ్మ, ఇంద్రాణి హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల ఆధ్యాత్మిక విద్యా శిక్షణ విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడుతుందని, రెండో రోజు కూడా వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, ధ్యానం, ఆధ్యాత్మిక చైతన్యంపై ప్రత్యేక శిక్షణ కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# స్వచ్ఛ రథంతో పారిశుద్ధ్యానికి శ్రీకారం

### - పొడి చెత్తకు నిత్యావసర వస్తువులు.. ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యం

### - డీడీఓ వెంకట సుబ్బయ్య




వేంపల్లె (కదిలించే వార్త) జూలై 29:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ రథం కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వేంపల్లిలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం స్థానిక పాత బజార్ ప్రాంతంలో స్వచ్ఛ రథాన్ని డివిజనల్ డెవలప్మెంట్ అధికారి (డీడీఓ) వెంకట సుబ్బయ్య పరిశీలించి, కార్యక్రమం నిర్వహణ తీరును సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలు, పట్టణాల్లో ఘన వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు స్వచ్ఛ రథందోహదపడుతుందని తెలిపారు. ప్రజలు ప్లాస్టిక్, కాగితం, ఇనుము వంటి పొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ రథానికి అందిస్తే, ఆ చెత్తను తూకం వేసి దాని విలువకు అనుగుణంగా నిత్యావసర సరుకులు అందజేస్తున్నట్లు వివరించారు.ప్రజలు చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను స్వచ్ఛంగా ఉంచేందుకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. స్వచ్ఛ రథం ద్వారా ప్రతి ఇంటికి చేరుకుని పారిశుద్ధ్యంపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కుళాయమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ రమణయ్య, ఈఓ కవిత, సిబ్బంది రాహుల్, విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లెలో ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు

### - శ్రీ షిర్డీ సాయి మందిరంలో విశేష పూజలు -

### - 1,500 మంది భక్తులకు అన్నదానం





వేంపల్లె(కదిలించే వార్త)జులై 29 :

వేంపల్లెలోని శ్రీ షిర్డీ సాయి మందిరంలో గురుపూర్ణిమ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించినట్లు శ్రీ షిర్డీ సాయి సేవా సమితి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి సాయిబాబా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.వేడుకల్లో భాగంగా ఆలయ అర్చకులు శంకరమంచి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో షిర్డీ సాయిబాబా స్వామివారికి పంచామృతాభిషేకం, మహా మంగళహారతి, ఇతర విశేష పూజలను వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని పట్టువస్త్రాలు, పుష్పతోమాలలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.ఆలయ ప్రాంగణంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించగా, భక్తులు విశేషంగా పాల్గొని పూజలు చేశారు. రోజంతా ఆలయ ప్రాంగణం సాయిబాబా నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.మధ్యాహ్నం సుమారు 1,500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించి గురుపూర్ణిమ వేడుకలను భక్తిపూర్వకంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో శ్రీ షిర్డీ సాయి సేవా సమితి కమిటీ సభ్యులు, సేవాదళం, మహిళా భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు పంపిణీ

### - 42 కేంద్రాలకు స్టవ్‌లు అందజేత -- వినియోగంపై సిబ్బందికి అవగాహన

### - సీడీపీఓ వి. సునిత




వేంపల్లె (కదిలించే వార్త) జూలై 29 :

వేంపల్లె మండల పరిధిలోని 42 అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లను పంపిణీ చేసినట్లు ఐసీడీఎస్ సీడీపీఓ వి. సునిత తెలిపారు. బుధవారం స్థానిక గాండ్లవీధి, నందిపల్లి అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన ఆమె, ఇండక్షన్ స్టవ్‌ల వినియోగ విధానం, పనితీరు, తీసుకోవాల్సిన భద్రతా జాగ్రత్తలపై అంగన్వాడీ సిబ్బందికి ప్రత్యేక అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ, ప్రస్తుతం వంట గ్యాస్ కొరత కారణంగా అంగన్వాడీ కేంద్రాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా ఇండక్షన్ స్టవ్‌ల వినియోగాన్ని ప్రవేశపెట్టిందన్నారు. నేషనల్ ఎఫిషియెన్సీ కుకింగ్ సంస్థ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 55 వేల అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లతో పాటు అవసరమైన వంట పాత్రలను సరఫరా చేసినట్లు వెల్లడించారు.అందులో భాగంగానే వేంపల్లె మండలంలోని 42 అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లను అందజేసినట్లు పేర్కొన్నారు. వీటి వినియోగంతో వంట ప్రక్రియ వేగవంతం కావడంతో పాటు గ్యాస్‌పై ఆధారపడే అవసరం తగ్గి, చిన్నారులకు పోషకాహారం తయారీ మరింత సులభతరం అవుతుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు డా. స్వర్ణలత, సుభద్రతో పాటు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# నాగిశెట్టిపల్లెలో పొలాల దారికి ముళ్ల అడ్డంకి.. రైతుల అవస్థలు!



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త జులై 29

వైఎస్సార్ కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలోని నాగిశెట్టిపల్లె పంచాయతీ పరిధిలో 100 ఎకరాల పొలాలకు వెళ్లే బాట అన్నదాతల పాలిట శాపంగా మారింది. నందిపల్లె చెక్‌పోస్ట్ వద్ద నుంచి ప్రారంభమై పుట్టా సుధాకర్ యాదవ్ కాలనీ మీదుగా మాగాణికి వెళ్లే రహదారిని ముళ్ల కంపలు పూర్తిగా ఆక్రమించేశాయి. దీంతో పొలాల్లోకి వెళ్లలేక, సాగు పనులు చేసుకోలేక స్థానిక రైతులు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు.

**పక్క పొలాల గట్లే దిక్కు**

నందిపల్లె చెక్‌పోస్ట్ నుంచి పుట్టా సుధాకర్ యాదవ్ కాలనీ వరకు సగం దూరం దారి బాగున్నప్పటికీ, అక్కడి నుంచి మాగాణి పొలాల్లోకి వెళ్లే అసలు రహదారి దట్టమైన ముళ్ల పొదలతో మూసుకుపోయింది.ఎరువులు, పురుగుల మందుల బస్తాలను భుజాలపై మోసుకుంటూ మైళ్ల తరబడి గట్ల వెంట వెళ్లాల్సి వస్తోందని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తోంది.

**మట్టి తోలి దారి పునరుద్ధరించాలి**

ఈ సందర్భంగా రైతు చెన్నుపల్లె రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కేవలం ముళ్ల కంపలు తొలగిస్తే సరిపోయే పరిస్థితి ఇక్కడ లేదని, కాలువలా మారిన దారిలో టిప్పర్లతో మట్టి పోసి, జేసీబీలతో రోడ్డును సమతలం చేయాల్సి ఉందని రైతులు చెబుతున్నారు. పంచాయతీ రాజ్ చట్టం మరియు ఉపాధి హామీ నిబంధనల ప్రకారం పొలం బాటలను పునరుద్ధరించి రవాణా సదుపాయం కల్పించాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందన్నారు.ఈ దారిలోని ముళ్ల కంపలను తొలగించి, మట్టి తోలి రహదారిని అందుబాటులోకి తెస్తే నాగిశెట్టిపల్లె పంచాయతీ పరిధిలోని దాదాపు 100 ఎకరాల మాగాణి రైతులకు పంటల రవాణా సులువవుతుంది. సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని, దారిని పునరుద్ధరించి తమ కష్టాలను తీర్చాలని 100 ఎకరాల ఆయకట్టు రైతాంగం కోరుతోంది.

# భక్తిశ్రద్ధలతో గురు పౌర్ణమి వేడుకలు

**- ప్రత్యేక అలంకరణ దర్శనం ఇచ్చిన సాయినాధుడు**

**- భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం**



పులివెందుల కదిలించే వార్త అర్బన్ జులై 29 పులివెందుల పట్టణంలో గురు పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా సాయినాధుని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పార్లపల్లి రోడ్డు సమీపంలో ఉన్న పాత శిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి పురస్కరించుకొని ఉదయస్థమాన ఆలయ ప్రధాన అర్చకుడు మురళి స్వామి కాగడ హారతి, మధ్యాహ్న హారతి, సంధ్య హారతి, సేజ హారతి, హారతులు ఇచ్చి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నప్రసాదా కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం సాయినాధుని గ్రామోత్సవం నిర్వహించారు. ఈ గ్రామసభలో కోలాటం, తాళాల భజన, డీజే పాటలు అందర్నీ ఆకట్టుకున్నాయి. స్వామివారి గ్రామసభలో ప్రజలు పాల్గొని స్వామి వారికి కార్యకర్తలను సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

### మైత్రి లేఔట్ లోని సాయిబాబాకు ప్రత్యేక పూజలు

### భక్తులకు అన్నదాన కార్యక్రమం

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లె గ్రామ సమీపంలో కొలువై ఉన్న సాయిబాబా దేవాలయంలో స్వామివారికి ఆలయ అర్చకులు ఉదయస్థ మానే ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం పచ్చల కొన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### బైపాస్ మార్కెట్లోని సాయినాధునికి ప్రత్యేక పూజలు



పులివెందుల పట్టణంలోని బైపాస్ రోడ్ మార్కెట్ లోని షిరిడి సాయిబాబా ఆలయంలో సాయినాధునికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### సాయినాధుని దర్శించుకున్న వైయస్ మనోహర్ రెడ్డి

గురు పౌర్ణమి పండుగ పురస్కరించుకుని పట్టణంలోని పార్లపల్లి రోడ్డు లో ఉన్న సాయిబాబా ఆలయంలో వైకాపా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైకాపా నాయకులు, వైయస్సార్ ట్రస్ట్ యజమాని వీరారెడ్డి, ఆంజనేయులు సాయినాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ రామసుబ్బయ్య వారిని దుశాలవాతో ఘనంగా సత్కరించారు.

# శ్రీ నందీశ్వరాలయంలో వైభవంగా శ్రీ శాకాంబరీ ఉత్సవాలు

**- సామూహిక కుంకుమార్చనలో మహిళల భక్తిశ్రద్ధ -- శాకాంబరీ అలంకరణతో ఆధ్యాత్మిక శోభ**



వేంపల్లె (కదిలించే వార్త) జూలై 29:

ఆషాఢ పౌర్ణమి పుణ్యదినాన్ని పురస్కరిం చుకుని వేంపల్లి మండలం నందిపల్లి గ్రామంలోని నందీశ్వరాలయంలో పార్వతీ అమ్మవారిని శ్రీ శాకాంబరీ దేవిగా అత్యంత వైభవంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం భక్తులతో కిక్కిరిసి ఆధ్యాత్మిక వాతావరణంలో కళకళలాడింది. అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, ధాన్యాలతో సుందరంగా అలంకరించగా ఆ దివ్య దర్శనం కోసం పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఉత్సవాల్లో మహిళలు విశేష సంఖ్యలో పాల్గొని శ్రీ శాకాంబరీ దేవికి భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. కుటుంబ సౌఖ్యం, ఆయురారోగ్యం, ఐశ్వర్యం, సస్యశ్యామలత కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మహిళల భక్తి, ఉత్సాహంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. శాకాంబరీ అలంకరణ కోసం భక్తులు స్వచ్ఛందంగా కూరగాయలు, పండ్లు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ శాకాంబరీ దేవి ప్రకృతి పరిరక్షణ, అన్నపూర్ణత, పంటల సమృద్ధి, ప్రజల ఆరోగ్యం, సర్వలోక శ్రేయస్సుకు ప్రతీక అని పేర్కొన్నారు. అమ్మవారి కృపతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉత్సవ విజయవంతానికి సహకరించిన దాతలు, భక్తులు, గ్రామస్థులు, సేవాదళ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ధర్మకర్తలు, కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

# ఎల్‌నినో ప్రభావం పై జిల్లాలోని అరటి తోటలను పరిశీలన

**- జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ దేవమునిరెడ్డి**





పులివెందుల కదిలించే వార్త జుల29

జిల్లాలో ఎల్‌నినో ప్రభావం ఉద్యాన పంటలపై పడుతున్న పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు సంయుక్త ఉద్యానశాఖ సంచాలకులు దేవమునిరెడ్డి, జిల్లా ఉద్యానశాఖ అధికారి హరిప్రసాద్, అరటి పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త కె. లలిత ,లింగాల మండలంలోని తాటిరెడ్డిపల్లి, ఎగువపల్లి, కొమనూతల మరియు మురారి చింతల గ్రామాల్లోని అరటి తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి తోటల పరిస్థితులను తెలుసుకొని, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంయుక్త ఉద్యానశాఖ సంచాలకులు దేవమునిరెడ్డి మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఎల్‌నినో ప్రభావం కారణంగా సాధారణం కంటే వర్షపాతం తగ్గే అవకాశం ఉందని, అలాగే ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా నేలలో తేమ వేగంగా తగ్గిపోవడంతో పాటు భూగర్భ జలాల మట్టం కూడా తగ్గే అవకాశం ఉందన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని సూచించారు. నీటి సంరక్షణే భవిష్యత్తులో పంటలను కాపాడే ప్రధాన మార్గమని పేర్కొంటూ, ప్రతి రైతు తన పొలంలో 20 ఐ 20 ఐ 3 మీటర్ల పరిమాణంలో వ్యక్తిగత వ్యవసాయ నీటి కుంట (Individual Farm Pond) తవ్వించుకోవాలని సూచించారు. అదేవిధంగా, పది మంది రైతులు కలిసి 100 ఐ 100 ఐ 3 మీటర్ల పరిమాణంలో కమ్యూనిటీ ఫార్మ్ పాండ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ ఫార్మ్ పాండ్ల నిర్మాణానికి ఉద్యానశాఖ ద్వారా ప్రభుత్వ నిబంధనల మేరకు సబ్సిడీ అందుబాటులో ఉందని తెలిపారు. వ్యక్తిగత ఫార్మ్ పాండ్లకు 90 వేలు వరకు రాయితీతో మరియు కమ్యూనిటీ ఫార్మ్ పాండ్లకు రూ.18 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేయబడుతుందని, కూడా ఉద్యాన శాఖ సబ్సిడి కల్పిస్తున్నట్లు వివరించారు. వర్షాభావం లేదా నీటి కొరత ఏర్పడే సమయంలో ఈ ఫార్మ్ పాండ్లు ఎంతో ఉపయోగపడతాయని, వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా అరటి వంటి ఉద్యాన పంటలకు అవసరమైన సమయంలో సాగునీటిని అందించవచ్చని తెలిపారు. దీంతో దిగుబడులు తగ్గకుండా రైతులు తమ పంటలను సంరక్షించుకోవచ్చన్నారు. అదనంగా, తోటలలో కలుపు మొక్కల నివారణతో పాటు నేలలో తేమను ఎక్కువకాలం నిల్వ ఉంచేందుకు ఉపయోగపడే వీడ్ మ్యాట్స్ (ఔవవస మీఫం) ఏర్పాటు కోసం కూడా ఉద్యానశాఖ ద్వారా రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే, నీటిని ఆదా చేస్తూ అధిక సామర్థ్యంతో సాగునీటిని అందించే మైక్రో ఇరిగేషన్ (డ్రిప్ ఇరిగేషన్) వ్యవస్థల ఏర్పాటుకు కూడా ప్రభుత్వం సబ్సిడీ కల్పిస్తున్నట్లు చెప్పారు. రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ రాయితీ పథకాలను వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఉద్యానశాఖ అధికారులు రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, మార్గదర్శకాలు ఎప్పటికప్పుడు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి ఉద్యానశాఖ అధికారి, పులివెందుల ఉద్యానశాఖ అధికారి, రైతు సేవా కేంద్రం సిబ్బంది, శాస్త్రవేత్తలు మరియు ఆయా గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆప్టికల్స్ వారికి న్యాయం జరిగే వరకూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్**



కదిలించే వార్త ధర్మవరం జులై 29

ధర్మవరం పట్టణం లో స్థానిక (ఆప్టీకల్స్ ) వారి వృత్తి మరియు జీవనాన్ని నాశనం చేసేవిధంగా కార్పొరేట్వ్యవస్థలకు కూటమి ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్ తెలిపారు అదేవిధంగా ధర్మవరం పట్టణంలో ఉన్న ఆప్టికల్స్ వారికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ బాధితుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని తక్షణమే లెనస్కార్ట్ భహుల కంపెనీని నిరోదించాలని లేనియడల భాదితులతో కలిసి ధర్మవరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్ని పార్టీలను ప్రజాసంఘాలను కలుపుకొని నిరసన కార్యక్రమం చెపడతమని తెలిపారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుబ్బారావుపేట పెద్ది రాజులు , బాలు, నవీన్ మరియు భాదితులు ఆప్టీకల్స్ యజమానులు శ్రీకాంత్ రెడ్డి, రాజు, జబివుల్లా, సాయి, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాస మహర్షి గురువులకే గురువు.. ఆది గురువు

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**

**- వేంపల్లె లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూర్ణిమ (వ్యాస పూర్ణిమ) వేడుకలు**



వేంపల్లె కదిలించే వార్త)జూలై 29: వేంపల్లె లో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గురుపూర్ణిమ (వ్యాస పూర్ణిమ) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదవ్యాస మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ వ్యాస మహర్షి గురువులకే గురువు, మానవాళికి విజ్ఞానాన్ని అందించిన ఆది గురువని కొనియాడారు. వేదాలను ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదంగా నాలుగు భాగాలుగా విభజించి మానవాళికి అందించిన మహనీయుడు వ్యాస మహర్షి అని పేర్కొన్నారు. అలాగే మహాభారతం, శ్రీమద్భాగవతం, భగవద్గీత, అష్టాదశ పురాణాలు, బ్రహ్మసూత్రాలు, 108 ఉపనిషత్తులు వంటి మహోన్నత గ్రంథాలను రచించి భారతీయ సంస్కృతికి అపూర్వమైన సేవ చేశారని వివరించారు. ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజున పరాశర మహర్షి, సత్యవతి దేవి దంపతులకు వ్యాస మహర్షి జన్మించారని, అందుకే ఈ రోజును వ్యాస పూర్ణిమగా, గురుపూర్ణిమగా జరుపుకుంటామని తెలిపారు. గురుపూర్ణిమ అనేది మానవాళికి జ్ఞానాన్ని అందించి సన్మార్గంలో నడిపించే ఉపాధ్యాయులు, ఆధ్యాత్మిక గురువులను స్మరించుకొని వారికి కృతజ్ఞతలు తెలిపే పవిత్ర దినమని డాక్టర్ తులసి రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, చక్రాయపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామాంజనేయరెడ్డి, సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బద్రి, రాఘవయ్య, బ్యాంకు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మైదుకూరు రైతులకు తీపి కబురు

**- తిప్పిరెడ్డిపల్లె-ముదిరెడ్డిపల్లె ఎత్తిపోతల పనులకు శంకుస్థాపన!**

**8.90 కోట్లతో ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభం**

**- జెసిబి ఎక్కి పనులను స్వయంగా ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**- వేలాది ఎకరాలకు అందనున్న సాగునీరు ఆనందంలో రైతులు**






బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త జులై 29

మైదుకూరు నియోజకవర్గ పరిధిలోని తిప్పిరెడ్డిపల్లె, ముదిరెడ్డిపల్లె గ్రామాల రైతుల దశాబ్దాల కలకు నేడు సాకారం లభించింది. ఎన్నో ఏళ్లుగా నీటి చుక్క కోసం ఎదురుచూస్తున్న ఈ ప్రాంత సాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రూ. 8.90 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన 'తిప్పిరెడ్డిపల్లె – ముదిరెడ్డిపల్లె ఎత్తిపోతల పథకం' భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ చారిత్రాత్మక ఘట్టంలో మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఐఏఎస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సాంప్రదాయ పూజా కార్యక్రమాల అనంతరం ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ కలసి స్వయంగా జెసిబి యంత్రంపైకి ఎక్కి పనులను ప్రారంభించడం అక్కడకు చేరుకున్న ప్రజలను, రైతులను విశేషంగా ఆకట్టుకుంది. కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను కేవలం మాటలకే పరిమితం చేయకుండా చేతల్లో చూపిస్తోందనడానికి ఈ ఘటనే నిదర్శనమని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

### మారనున్న గ్రామీణ రూపురేఖలు

ఈ ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత తిప్పిరెడ్డిపల్లె, ముదిరెడ్డిపల్లె చెరువులు నిండుకుండల్లా మారనున్నాయి. దీనిద్వారా పరిసర ప్రాంతాల్లోని వేలాది ఎకరాలకు నిరంతర సాగునీరు అందనుంది. భూగర్భ జలాలు పెరిగి, పంటల ఉత్పాదకత అధికమవ్వడంతో పాటు రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని అధికారులు వెల్లడించారు. ఈ ప్రాజెక్టుతో మైదుకూరు నియోజకవర్గ వ్యవసాయ రంగంలో ఒక నూతన అధ్యాయం మొదలుకానుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

### దశాబ్దాల మా కలను కళ్లముందు నిలిపారు!

"మా గ్రామాల రైతులు దశాబ్దాలుగా పడుతున్న నీటి ఇబ్బందులను అర్థం చేసుకుని, ఈ భారీ ప్రాజెక్టును మంజూరు చేయించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కి, కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి కి జీవితాంతం రుణపడి ఉంటాం."

### స్థానిక రైతాంగం ఆనందబాష్పాలు

### అధికారులకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు

ప్రాజెక్టు మంజూరు, వేగవంతమైన అనుమతులు మరియు క్షేత్రస్థాయి అమలుకు సహకరించిన జలవనరుల శాఖ (ఇరిగేషన్) అధికారులకు, ఇతర ప్రభుత్వ విభాగాలకు నియోజకవర్గ ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. "రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది... గ్రామం బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది" అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని ఈ సందర్భంగా ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# డాక్టర్ సి. నారాయణరెడ్డి జయంతి వేడుకలు.




తిరుపతి రూరల్ కదిలించే వార్త 29 జులై తిరుపతి లో తెలుగు భాషపై ప్రేమ, మానవీయ విలువలు, సామాజిక చైతన్యం ఆయన ప్రతి రచనలో ప్రతిఫలిస్తాయని, యువత డాక్టర్ సి. నారాయణరెడ్డి రచనలను చదివి స్ఫూర్తి పొందాలని గుండాల గోపీనాథ్ రెడ్డి పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి కళాకారులు గుండాల గోపీనాథ్ రెడ్డి, కే ఎన్ రాజా, డాక్టర్ విద్వాన్ కస్పా పద్మనాభం, మెట్టపల్లి బ్రహ్మానంద రెడ్డి, ఆర్ఎంఎస్ భాస్కర్, కాంతారావు, పెరియార్ స్వామి రామ్ కుమార్, పవన్ చౌదరి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు, పోలే జనార్దన్ రెడ్డి, చంగల్ రాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గడప వద్దకే పాలన.. వేంపల్లెలో టీడీపీ ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన

- సంక్షేమం--అభివృద్ధితో ప్రజల మన్ననలు పొందుతున్నాం: బీటెక్ రవి

- 45 రోజుల డోర్ టు డోర్ కార్యక్రమంలో ప్రజల సమస్యల నమోదు





వేంపల్లె(కదిలించే వార్త) జూలై 29:

ప్రజల గడప వద్దకే పాలనను తీసుకెళ్లి సంక్షేమ పథకాలను ప్రతి అర్హ కుటుంబానికి చేరవేస్తున్నామని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలో నిర్వహించిన "ఇంటింటికీ తెలుగుదేశం (డోర్ టు డోర్)" కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ పరిశీలకుడు సామకోటి ఆదినారాయణ, వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు.శ్రీరామనగర్, కాలేజీ రోడ్డు తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసిన బీటెక్ రవి, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తైన సందర్భంగా ప్రజల నుంచి ప్రత్యక్షంగా ఫీడ్‌బ్యాక్ సేకరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 45 రోజుల డోర్ టు డోర్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గ్రామాలు, వార్డుల్లో ప్రజల అవసరాలు, సమస్యలను నమోదు చేసి స్థానిక సంస్థల ఎన్నికలలోపు వీలైనంత వరకు పరిష్కరించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు.వేంపల్లెలో ప్రజలు కూటమి ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేశారని, డ్రైనేజీలు, రోడ్లు, రోడ్ల ఎత్తు పెంపు వంటి స్థానిక సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని పేర్కొన్నారు. 'తల్లికి వందనం', ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ.4,000 వృద్ధాప్య పెన్షన్ వంటి పథకాలపై ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారని తెలిపారు. ప్రతి నెల ఒకటో తేదీన పెన్షన్ పంపిణీ చేయడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని, పెరిగిన పెన్షన్ కారణంగా వృద్ధులను కుటుంబ సభ్యులు తిరిగి ఇంటికి తీసుకువస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వేంపల్లె మేజర్ పంచాయతీని కూటమి కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామని బీటెక్ రవి స్పష్టం చేశారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం ఎన్నికల కోసమే కాకుండా ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడానికే ఉద్దేశించిందన్నారు.రాష్ట్ర రాజకీయాలపై స్పందిస్తూ, డీఎస్సీ పరీక్షలో అక్రమాలు జరిగాయని నిరూపించే ఆధారాలు లేవన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వంపై విమర్శించేందుకు అంశాలు లేకపోవడంతోనే లోకేష్‌పై ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. ఆడబిడ్డ నిధి మినహా సూపర్ సిక్స్ హామీలను ప్రభుత్వం అమలు చేసిందని, ఆ పథకాన్ని కూడా త్వరలో అమలు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పేర్ని నాని చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, ప్రజల తీర్పే రాజకీయ నాయకుల భవిష్యత్తును నిర్ణయిస్తుందని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ జగన్నాథ్ రెడ్డి,టౌన్ అధ్యక్షుడు నామ వేమకుమార్, మండల అధ్యక్షుడు మునిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ షబ్బీర్, దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, మైనార్టీ అధ్యక్షుడు తెలంగాణ వలి, బాలస్వామిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మొహమ్మద్, డక్కా రమేష్, గంగాధర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు, వేణుగోపాల్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, శివయ్య, శ్రీనివాసులు, రాజా నాయక్‌తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# వేంపల్లె పంచాయతీపై టీడీపీ జెండా ఎగురవేస్తాం

- ఇంటింటి ప్రచారంలో బిటెక్ రవి ధీమా

- ప్రజా సమస్యలపై అధికారులకు ఆదేశాలు

- టీడీపీలోకి పలు కుటుంబాల చేరిక





వేంపల్లె(కదిలించే వార్త) జూలై 29 :

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వేంపల్లె గ్రామ పంచాయతీపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ బిటెక్ రవి స్పష్టం చేశారు. బుధవారం వేంపల్లెలో నిర్వహించిన ఇంటింటి టీడీపీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు.ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న బిటెక్ రవి, తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, విద్యుత్ తదితర స్థానిక సమస్యలపై సంబంధిత అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, గత రెండేళ్లుగా టీడీపీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి అనే ద్విచక్రాలపై ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అదే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయానికి బాటలు వేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వేంపల్లె శ్రీరామనగర్ ప్రాంతానికి చెందిన పలు కుటుంబాలు టీడీపీలో చేరాయి. యువ నాయకుడు డక్కా రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిటెక్ రవి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వేంపల్లెలో టీడీపీ ప్రచార కార్యక్రమాలు మరింత వేగం పుంజుకున్నాయి.

# మఠంలో గురుపౌర్ణమి వేడుకల కోలాహలం

- భక్తులతో కిటకిటలాడిన కందిమల్లాయపల్లె



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త జులై 29

ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రమైన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో గురు పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. మఠాధిపతి శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారి దివ్య ఆశీస్సులతో, ఆయన ఆధ్వర్యంలో మఠంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. స్వామివారిని దర్శించుకోవడానికి తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు కందిమల్లాయపల్లెకు చేరుకోవడంతో క్షేత్ర ప్రాంగణం భక్తిపారవశ్యంతో మైమరచిపోయింది.



**భక్తులకు ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన భద్రత**

వేడుకల సందర్భంగా స్వామివారి దర్శనార్థం విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్థానిక సీఐ ఆదేశాల మేరకు ఎస్సై శివప్రసాద్ పర్యవేక్షణలో పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. హెడ్ కానిస్టేబుళ్లు, పోలీసు సిబ్బంది క్యూలైన్లను క్రమబద్ధీకరిస్తూ, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం భద్రతను పర్యవేక్షిస్తున్నారు. "శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సేవలో భక్తులు తరిస్తుంటే... ఆ భక్తుల సేవలో పోలీసులు" భాగస్వామ్యమవుతూ సమర్థవంతంగా విధి నిర్వహణ చేపడుతున్నారని పలువురు కొనియాడారు. భక్తుల రద్దీ దృష్ట్యా తాగునీరు, ప్రాథమిక వసతుల ఏర్పాటుపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించారు.

# రేణిగుంటలో ఏపి రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

తిరుపతి రూరల్ కదిలించే వార్త 29 జూలై

రేణిగుంట, మండలంలో విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ .ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం రేణిగుంటలోని ఏపి రెసిడెన్షియల్ బాలుర పాఠశాల, హాస్టల్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తరగతి గదులను, పాఠశాల ఆవరణలో రక్షిత తాగునీరు, తదితర మౌలిక వసతులను పరిశీలించారు. హాస్టల్ లో లైట్ లు ఫ్యాన్ లకు అవసరమైన మరమ్మత్తులు చేయించాలని సూచించారు. మధ్యాహ్న భోజన వంట గదిని పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, శుభ్రమైన ఆహారం అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందించే యూనిఫారం లు, షూ లు సక్రమంగా అందుతున్నాయా, మధ్యాహ్న భోజన నాణ్యతా తదితర వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డిఓ భానుప్రకాష్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ రవి కాంత్, వైస్ ప్రిన్సిపల్ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి -- ప్రతి కుటుంబానికి ప్రభుత్వం" లక్ష్యంతో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి విశేష ప్రజాస్పందన



తిరుపతి కదిలించే వార్త 29 జూలై

తిరుపతి నియోజకవర్గ ఎస్ కే డి నగర్ లో పరిధిలోని క్లస్టర్-3, వార్డు-26లో బుధవారం "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జేబీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించగా, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ పనబాక లక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు వార్డు ప్రజలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలుకుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా డాక్టర్ పనబాక లక్ష్మి మాట్లాడుతూ, "ప్రతి ఇంటికి -- ప్రతి కుటుంబానికి ప్రభుత్వం" అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రజలు స్పందిస్తూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుపరిపాలన అందుతోందని, అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తోందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ యాదవ్ చైర్మన్ నరసింహ యాదవ్ గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్ మాజీ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ క్లస్టర్ ఇన్‌చార్జ్ పులిగోరు మురళి, క్లస్టర్ ఇన్‌చార్జీలు, క్లస్టర్ నాయకులు సింగంశెట్టి సుబ్బరామయ్య, భాష .శంకర్. శ్రీనివాసులు వార్డు నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు. ఇన్చార్జ జేబీ శ్రీనివాసులు



తిరుపతి కదిలించే వార్త 29 జూలైతిరుపతి నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, భద్రత కోసం స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ కింద 2.5 కోట్లతో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను బుధవారం ఉదయంఎ ఎం.ఎస్. సుబ్బలక్ష్మి కూడలిలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. దీనితో నగరంలోని 11 ప్రధాన సర్కిల్స్ లో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చాయి. నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు నూతన ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. వాహనదారులు ముఖ్యంగా టూ వీలర్స్ ట్రాఫిక్ సిగ్నల్స్ కు అనుగుణంగా నడుచుకోవాలని ఆయన కోరారు. అలాగే ఆటో డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్లు సిగ్నల్స్ పాటించి ఎటువంటి అప్పాయాలు జరగకుండా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు కొండయ్య, భక్తవత్సలం, కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఎస్ ఈ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ ఈ.ఈ. రవి, మునిసిపల్ ఇంజినీర్లు తులసి, గోమతి, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, మాజీ డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ టీటీడీ బోర్డు మెంబర్ ముండ్ల నవనీశ్వర్ రెడ్డి కి నివాళు లర్పించిన టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి .



కడప జూలై 29 కదిలించే వార్త

కడప జిల్లా, చెన్నూరు మండలం, ముండ్లపల్లి గ్రామానికి చెందిన మాజీ టీటీడీ బోర్డు మెంబర్ ముండ్ల నవనీశ్వర్ రెడ్డి అకాల మరణం.విషయం తెలుసుకున్న టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి మూళ్ళపల్లెలోని వారి నివాసానికి వెళ్ళి, నవనీశ్వర్ రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి అశ్రునివాళులర్పించారుఅనంతరం, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సానుభూతిని తెలియజేశారు. నవనీశ్వర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్టసమయంలో వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

# అన్నదానం చేయడం మహా పుణ్యం


- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి



కడప జూలై 29 కదిలించే వార్త

బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్లలోని అగ్రహారం దగ్గర నిత్య అన్నదాన కార్యక్రమం ప్రారంభోత్సవానికి నిర్వాహకులు బైరిశెట్టి శ్రీనివాసులు స్థలదాత సుబ్బరాయుడు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం విజయ జ్యోతి మీడియాతో మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం చేయడం మహా పుణ్యమని ప్రజలు తమ సంపాదనలో కుటుంబానికే కాకుండా పదిమందికి ఉపయోగపడేలా ఉన్నప్పుడే సమాజం బాగుంటుందని ఆమె అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి నా వంతు అన్ని సహకారాలు ఉంటాయని ఆమె నిర్వాహకులకు హామీ ఇచ్చారు అనంతరం నిర్వాహకులు ఈ కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ జిల్లా అధ్యక్షులు పుల్లూరు భాష, బి కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు గుర్రప్ప, కాంగ్రెస్ నాయకులు ఖాజావల్లి , నాయబ్ రసూల్, బైరిశెట్టి అశోక్ , సిద్ధిక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# కమల్ అమృత్ వాణి-211



ఆత్మగౌరవసంపన్నో న యాచేత్ అధర్మతః ।
స్వశ్రమేణార్జితం ధనం శ్రేయసే సుఖదాయకమ్ ॥

తాత్పర్యం.

ఆత్మగౌరవం మనిషి వ్యక్తిత్వానికి వెన్నెముక. అధర్మ మార్గంలో సంపాదించిన ధనం శాశ్వత సుఖాన్ని ఇవ్వదు. స్వశ్రమతో సంపాదించిన ఫలమే నిజమైన గౌరవాన్ని ఇస్తుంది. కష్టపడి సాధించిన విజయం చిరస్థాయిగా నిలుస్తుంది. ఆత్మగౌరవం మనిషిని స్వావలంబిగా మారుస్తుంది.

నిజాయితీతో కూడిన జీవితం మనసుకు ప్రశాంతతను ఇస్తుంది. స్వాభిమానమే వ్యక్తిత్వానికి అలంకారం.

గౌరవంతో జీవించడం గొప్ప విజయానికి నాంది.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## మనం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలి

- అది స్థానిక సంస్థల ఎన్నికలకు ఎంతో ముఖ్యం
- జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో సమావేశం
- పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి







అనంతపురం, కదిలించే వార్త, జులై 29 :మనం చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడిపై ఉందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నాల్గవ బుధవారం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమన్వయకమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, జిల్లా కమిటీ నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అర్బన్ నియోజకవర్గ పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయింపు కోసం తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి పలు కీలక సూచనలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతి కార్యకర్త, నాయకుడు క్షేత్రస్థాయిలో ఉండాలన్నారు. ఇటీవల జరిగిన ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం చేయడంలో బీఎల్ఏ లు చాలా కీలకంగా వ్యవహరించారన్నారు. అదే తరహాలోనే ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని తీసుకోవాలన్నారు. ఇందులో కూడా బూత్ ఇన్ ఛార్జిలదే కీలక పాత్ర ఉంటుందన్నారు. మనకు ప్రతి ఓటు కీలకమైందేనన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త వారి పరిధిలోని ప్రతి ఓటర్ ను మనం చేరుకునేందుకు ఇది మంచి అవకాశం అని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వంలో వైసీపీ చేసిన వినాశనాలను ప్రజలకు వివరించాలన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమన్ని తెలియజేయాలన్నారు. త్వరలోనే హౌసింగ్, టిడ్కో ఇళ్ల సమస్యలను పరిష్కరిస్తున్నామని.. దీనిని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఇప్పటికే మూడు రోజులుగా కార్యక్రమం విజయవంతంగా సాగుతోందన్నారు. మిగిలిన 42రోజులు కూడా ప్రతి ఒక్కరూ ఇందులో పాల్గొనాలన్నారు. జిల్లా కార్యవర్గం కూడా చురుగ్గా పని చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

## నివ్య ఆటోమొబైల్స్‌లో న్యూ మారుతి బ్రెజ్జా ఆవిష్కరణ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్







అనంతపురం, కదిలించే వార్త, జులై 29 :అనంతపురంలోని నివ్య ఆటోమొబైల్స్‌లో న్యూ మారుతి బ్రెజ్జా ఎస్‌యూవీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు నూతన వాహనాన్ని ఆవిష్కరించి తొలి వీక్షణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతికత, అత్యున్నత భద్రతా ప్రమాణాలు, ఆకర్షణీయమైన డిజైన్‌తో రూపొందిన న్యూ బ్రెజ్జా కుటుంబ వినియోగానికి అత్యంత అనువైన వాహనమని అన్నారు. నాణ్యమైన సేవలతో వినియోగదారుల విశ్వాసాన్ని పొందుతున్న నివ్య ఆటోమొబైల్స్ సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నివ్య ఆటోమొబైల్స్ జీఎం (సేల్స్) డీఎల్‌వీ గంగిరెడ్డి, జీఎం (సర్వీస్) హరికృష్ణ మాట్లాడుతూ అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. భద్రత, సౌకర్యం, మెరుగైన పనితీరుతో ఈ వాహనం వినియోగదారులను ఆకట్టుకుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, వినియోగదారులు, ఆటోమొబైల్ రంగానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## మొబైల్స్ షాప్ యజమానులు, మెకానిక్ ల సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి పత్రం

- కడప మొబైల్ షాప్, టెక్నీషియన్స్ అసోసియేషన్






కడప జూలై 29 కదిలించే వార్త

మొబైల్స్ ఓనర్లు, సెల్ మెకానిక్లు ఎదురొక్కంటున్న సమస్యలను అదిగమించుటకు అందరిక్షేమం కోసంఅసోసియేషన్ను ఏర్పర్చుకొన్నామని అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి పుల్లయ్య తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా కడప నగరం రైతు బజార్ సర్కిల్ నుంచి కడప మొబైల్స్, టెక్నీషియన్స్ అసోసియేషన్ నాయకులు సభ్యులు పెద్ద ఎత్తున ర్యాలీగా ఎమ్మెల్యే ఇంటి వద్ద చేరుకొని ఎమ్మెల్యే మాధవి రెడ్డికి రీజినల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ గత అనగా 2024వ సంవత్సర ములో మా అసోసియేషన్ రిజి ష్టరు చేయించి గుర్తింపు తెచ్చుకు న్నాము.మేము ఆంధ్ర ప్రదేశ్ మొబైల్ షాపు టెక్నీషియన్ అసోసియేషన్కు అనుసందానంగా మా యొక్కఅసోసియేషన్ పని చేస్తుంది, ఎవరు కూడా వారి ఇష్టానుసారంగా వ్యాపారం చేయకుండా వారి వాళ్ళ ఇతరు ల కు ఇబ్బంది కలుగకుండా నిర్దిష్టమై రేట్లు ఫిక్స్ చేసి హటరీల్ సెల్, రిటైల్ షాపులకు తగాదాలు తప్పులు తలెత్తకుండా మా అసోసియేషన్ చూసుకుటుందన్నారు.మా అసోసియేషన్ భవిష్యత్ ప్రణాళికల గురించి ఎమ్మెల్యే గారికి వివరించడం జరిగింది అన్నారు. ప్రస్తుతం కడప నగరంలో మొబైల్ షాప్ ఓనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే గారికి వివరించడం జరిగిందన్నారు. కడప నగరంలోని మొబైల్ షాప్ ఓనర్లు మరియు టెక్నీషియన్లకు తమ వంతు మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే గారిని అసోసియేషన్ సభ్యులు కోరారు. అనంతరం వారు సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మొబైల్ అసోసియేషన్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రెహమాన్, వాహబ్, షఫీ ఉల్లా, భాష, నగరం చౌదరి, గణపతి, భరత్ పటేల్,మదన్ ,సురేష్ పటేల్,నరేంద్ర చౌదరి అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్స్, అసోసియేషన్ సభ్యులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కమలాపురం--కడప మార్గంలో బస్సుల సంఖ్యను పెంచాలి.


- వైసీపీ నాయకుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి



కమలాపురం కదిలించే వార్త జులై 29

కమలాపురం--కడప మార్గంలో బస్సులు పెంచాలని వైసీపీ నేతలు సంబటూరు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలోకమలాపురం టౌన్ నుంచి కడపకు వెళ్లే ప్రయాణికుల ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ మండల వైసీపీ నాయకులు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రమేష్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వైసీపీ నాయకుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కమలాపురం--కడప మార్గంలో బస్సుల సంఖ్యను పెంచాలని కోరారు. ప్రస్తుతం కమలాపురం టౌన్ నుంచి బస్సులు ఎక్కేందుకు ప్రయాణికులు మూడు రోడ్ల కూడలి వరకు వెళ్లాల్సి వస్తోందని ఆయన తెలిపారు. ఉదయం వేళల్లో బస్సుల కొరత కారణంగా విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అలాగే బస్సుల కోసం ఎక్కువసేపు వేచి ఉండాల్సి వస్తోందని, ప్రయాణికుల సౌకర్యం కోసం టౌన్ నుంచే బస్సులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే సబ్ జైల్ ఫీలింగ్ స్టేషన్ వరకు ఆర్టీసీ బస్సులు నడిపేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన ఆర్టీసీ ఆర్ఎం, సోమవారం నుంచి ఉదయం, సాయంత్రం వేళల్లో కొన్ని బస్సులను సబ్ జైల్ ఫీలింగ్ స్టేషన్ వరకు నడిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు ఉత్తమ రెడ్డి గంగాధర్ రెడ్డి రామసుబ్బారెడ్డి, మునీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి జేసీ ప్రభాకర్ రెడ్డి అన్నని కుటుంబ సభ్యులతో కలిసిన శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య








తాడిపత్రి, కదిలించే వార్త, జులై 29 :గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్‌లో ఉన్న శివ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి అన్నని కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ మహర్షి వాల్మీకి సేవా దళ్ రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ శివ సాయిబాబా ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని శివ సాయిబాబా దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, సేవాదళ్ సభ్యులు, భక్తులు మరియు స్థానిక ఈ కార్యక్రమంలో శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడాయిపల్లి ఆది, ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సాయి కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగరాజు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుష్ప నారాయణరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నీలకంఠారెడ్డి, శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ సహాయ కార్యదర్శి చిన్న, తాడిపత్రి కార్యదర్శి చంద్ర, అనంతపురం యూత్ అధ్యక్షుడు జగదీష్, రామలింగయ్యపల్లితో పాటు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

-పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే
- బాబా కృపాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్ష







అనంతపురం, కదిలించే వార్త, జులై 29 :

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్నారు. టీడీపీ నాయకులు, సన్నిహితులతో కలిసి పలు ఆలయాలను సందర్శించారు. ముందుగా వేమన టెలిఫోన్ భవన్ వద్ద ఆలయానికి ఆ తర్వాత 3వ రోడ్డు, చెరువు కట్టపై వెలిసిన బాబా ఆలయాలను సందర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు అర్చకులు, నిర్వాహకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేకంగా అర్చనలు, పూజా కార్యక్రమాలు చేశారు. బాబా దర్శనం అనంతరం పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ శ్రీ శిరిడీ సాయి నాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో వర్షాలు సంవృద్ధిగా కురిసి, జలాశయాలు నీటితో కళకళలాడాలని కోరుకున్నారు. బాబా కృపా కటాక్షాలతో భవిష్యత్ లో అర్బన్ నియోజకవర్గ ప్రజల కోసం మరింత కష్టపడి పని చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# 5ఏళ్ల తుగ్లక్ పాలనతో రాష్ట్రాన్ని 20ఏళ్లు వెనక్కు నెట్టారు

- ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- సూర్యనగర్ లో ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమం
- డీఎస్సీపై బహిరంగ చర్చకు రమ్మంటే ఎందుకు పారిపోతున్నారు
- వైసీపీ నేతలపై ఎమ్మెల్యే దగ్గుపాటి విమర్శలు





అనంతపురం, కదిలించే వార్త, జులై 29 :

5ఏళ్ల తుగ్లక్ పాలనతో రాష్ట్రాన్ని 20ఏళ్లు వెనక్కు నెట్టారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని సూర్యనగర్ లో ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే దగ్గుపాటికి ఘన స్వాగతం పలికారు. ప్రతి ఇంటికీ, దుకాణం వద్దకు వెళ్లి రెండేళ్ల పాలన గురించి ఎమ్మెల్యే వివరించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజా స్పందనను తెలుసుకున్నారు. అలాగే కొన్ని చోట్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రెండేళ్ల పాలన పై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. అభివృద్ధిపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ఐదేళ్ల గొడ్డలి పార్టీ పాలనలో ప్రజల్ని పీడించారు, రాష్ట్రాన్ని నాశనం చేశారన్నారు. పక్క రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రం వెనుకబడిపోయిందని.. ఇలాంటి సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తన అనుభవంతో రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టారన్నారు. వైసీపీలో ఉద్యోగుల్ని, ఉపాధ్యాయుల్ని పింఛనర్లను ఇబ్బంది పెట్టారని.. వేతనాలు ఎప్పుడు వస్తాయో తెలిసేది కాదన్నారు. కానీ ఈరోజు 1వ తేదిన పింఛన్లు, వేతనాలు, రేషన్ బియ్యం అందిస్తున్నామన్నారు. డీఎస్సీ పేపర్ లీకేజి అంటూ వైసీపీ నాయకులు కొత్త నాటకం మొదలు పెట్టారని.. దీనిపై బహిరంగ చర్చకు రమ్మని మంత్రి నారా లోకేష్ సవాల్ చేస్తే పారిపోతున్నారన్నారు. కేవలం 150రోజుల్లోనే మెగా డీఎస్సీ ప్రక్రియని పూర్తి చేసి.. 15,347ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారన్నారు. అర్బన్ నియోజకవర్గంలో గత ఐదేళ్లలో ఒక కాలువ కానీ.. ఒక రోడ్డు కూడా నిర్మించలేదన్నారు. కానీ 2ఏళ్లలోనే మౌళిక వసతుల కోసం 200కోట్లు ఖర్చు చేసినట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ గడ్డం సుబ్రహ్మణ్యం, బుగ్గయ్య చౌదరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, సంగా తేజస్విని, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ సరిపూటి రమణ, మాజీ కార్పొరేటర్ బాలాంజనేయులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లక్ష్మీదేవి, కోయూనిట్ ఇంచార్జ్ ఓబుల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బోయ శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్షదుల్లా, టిడిపి నాయకులు కమ్మూరు నాగరాజు, డిష్ నాగరాజు, సరిపూటి శ్రీకాంత్, మున్వర్, నారాయణస్వామి యాదవ్, కార్పోరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, మీడియా కోఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేసి వాటి కదలికలను ఐసిసిసి ద్వారా నిరంతరం పర్యవేక్షించాలి

- : నగర ప్రజలు చెత్తను రోడ్లు, కాలువలు, బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా నగరపాలక సంస్థ చెత్త సేకరణ వాహనాలకు ఇవ్వాలి..
- : నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించాలి
- : స్వచ్ఛమైన అనంతపురం నిర్మాణానికి నగర ప్రజలందరూ సహకరించాలి..
- : జిల్లా కలెక్టర్ మరియు నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి ఓ.ఆనంద్..
- : అనంతపురం నగర పాలక సంస్థలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (Xజజజ)ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్





అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, జులై 29 :-


నగరపాలక సంస్థకు చెందిన అన్ని వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేసి వాటి కదలికలను ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ మరియు నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి ఓ.ఆనంద్ ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరపాలక సంస్థలో ఏర్పాటుచేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (Xజజజ)ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి కేంద్రం పనితీరును పరిశీలించారు. నగరంలోని సీసీ కెమెరాలు, కంప్యూటర్ వ్యవస్థలు, జీపీఎస్ ట్రాకింగ్ ద్వారా వాహనాల పర్యవేక్షణ తదితర అంశాలను జిల్లా కలెక్టర్ సమీక్షించారు.- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థకు చెందిన అన్ని వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలు ఎల్లప్పుడూ పనిచేసేలా చూసి, సాంకేతిక లోపాలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పారిశుధ్య పనులు, చెత్త సేకరణ, వాహనాల కదలికలు తదితర పౌర సేవలను ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షించి, లోపాలు గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు చెత్తను రోడ్లు, కాలువలు, బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, నగరపాలక సంస్థ చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించాలని నగర పాలక సంస్థ కమిషనర్ జస్వంతరావును ఆదేశించారు.- నగర పరిశుభ్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, స్వచ్ఛమైన అనంతపురం నిర్మాణానికి నగర ప్రజలందరూ నగరపాలక సంస్థకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ మరియు అనంతపురం నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ జస్వంతరావు, ఎస్.ఈ రాజశేఖర్, Xజజజ సిబ్బంది, అసిస్టెంట్ ఇంజనీర్లు నవీన్, ముఖేష్ పాల్గొన్నారు.

# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు

- వ్యాస పౌర్ణమి సందర్భంగా సరస్వతీ విద్యా మందిర్లో వ్యాస భగవానునికి ప్రత్యేక పూజలు, చిన్మయ మిషన్ స్వామి ఆత్మ విధానంద గురు వందన కార్యక్రమం









అనంతపురం, కదిలించే వార్త, జులై 29 :సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి పురస్కరించుకుని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వివిధ ప్రాంతాల్లో నారాయణ సేవ దాదాపు 1000 మందికి నిర్వహించ అని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారుఅలాగే శిరిడి సాయినాధునికి ప్రత్యేక పూజలు అభిషేకాధి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బాబా భక్తులు శ్రీ శ్రీమతి విజయలక్ష్మి శాస్త్రి దంపతులు గురు సేవా జ్యోతిష్యాలయం నంద్యాల రఘునాథ స్వామి ఆర్థిక సాయం అందించారుఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర నరేష్ విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



# నరసికం సరుకులు కూరగాయలు పంపిణీ చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోండి

- శివకుమార్ నాయక్ GVSS రాష్ట్ర అధ్యక్షులు
- మల్లికార్జున నాయక్ GPSS రాష్ట్ర అధ్యక్షులు




అనంతపురం, కదిలించే వార్త, జులై 29 :ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు సంబంధించి అనంతపురం జిల్లాలో టెండర్లు చేసినటువంటి కొంతమంది కాంట్రాక్టర్లు అందరూ కుమ్మక్కై అధిక ధరలకు టెండర్లు వేసి తమకు నచ్చినట్టుగా ఇష్టానుసారంగా నాణ్యతలేని సరుకులు కూరగాయలు పంపిణీ చేస్తున్నారని తమ తీరు మార్చుకోకుండా ఇలాగే పంపిణీ చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ధనుంజయ నాయక్ జిల్లా GVSS అధ్యక్షులు తరుణ్నాయకులు పాల్గొన్నారు.

# అనంతపురం డీఎస్పీగా ఎం. చంద్రశేఖర్ బాధ్యతల స్వీకరణ




అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, జులై 29 :

అనంతపురం నూతన డీఎస్పీగా ఎం. చంద్రశేఖర్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. మంగళగిరి నుంచి బదిలీపై వచ్చిన ఆయన స్థానిక పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని, ప్రజలకు పోలీసు వ్యవస్థ పట్ల మరింత నమ్మకాన్ని కలిగిస్తామని స్పష్టం చేశారు.

**అనుభవజ్ఞుడైన అధికారి :**

నూతన డీఎస్పీ చంద్రశేఖర్ 1995 బ్యాచ్‌కి చెందిన అధికారి. అంతకుముందు 1992 నుంచి 1995 వరకు ఏపీ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో ఉద్యోగిగా సేవలు అందించారు. ఆ తర్వాత ఎస్ఐగా ఎంపికై ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాల్లో సమర్థవంతంగా పనిచేశారు. 2010లో ఆయన సీఐగా పదోన్నతి పొందారు. అనంతరం తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో లా అండ్ ఆర్డర్ విభాగంతో పాటు సి.ఐ.డి (జ×ణ) విభాగంలో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఇటీవల డీఎస్పీగా పదోన్నతి పొందిన ఆయన, మంగళగిరి నుంచి అనంతపురం బదిలీపై వచ్చి ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు.

# మెగా డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు జగన్ రెడ్డికి, వైసీపీ నాయకులకు లేదు

**16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి హామీని నిలబెట్టుకున్న ప్రభుత్వం నారా లోకేష్**

**వైసీపీ ఫేక్ ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు.. టీడీపీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు**

**జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సమన్వయ కమిటీ సమావేశం**

**సమావేశంలో పాల్గొన్న అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, కమిటీ సభ్యులు**






అనంతపురం, కదిలించే వార్త, జులై 29 :

మెగా డీఎస్సీపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నవేనని, ఎన్నికల హామీని అమలు చేసి 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు జగన్‌కు, వైసీపీ నాయకులకు లేదని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు అన్నారు. అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిరవించారు. ఈ సమావేశంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలను చర్చించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన అభివృద్ధి సంక్షేమం ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వం పారదర్శకంగా మెగా డీఎస్సీని నిర్వహించి 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందన్నారు. హామీలు ఇచ్చి విస్మరించే సంస్కృతి కూటమి ప్రభుత్వానికి లేదని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు గతంలో కోర్టులను ఆశ్రయించిన వైసీపీ నాయకులు, ఇప్పుడు అక్రమాలు జరిగాయంటూ నిరాధార ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. నిజంగా అవకతవకలు జరిగాయని భావిస్తే ఆధారాలతో నిరూపించాలని, ప్రజలను తప్పుదోవ పట్టించే అసత్య ప్రచారాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వం మాదిరిగా హామీలు ఇచ్చి అమలు చేయకుండా తప్పించుకునే ప్రభుత్వం ఇది కాదన్నారు. నిరుద్యోగ యువతకు మరిన్ని అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం త్వరలో మరో డీఎస్సీ నిర్వహించేందుకు కూడా సిద్ధంగా ఉందని పూల నాగరాజు తెలిపారు. వైసీపీ ఫేక్ ప్రచారాలను ప్రజలు ఇకపై విశ్వసించే పరిస్థితి లేదని, అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనతో కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని చూరగొంటోందని పూల నాగరాజు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు రంగయ్య, గుమ్మనూరు వెంకటేశులు, బండి ఆదినారాయణ, పెరువళ్ళి కృష్ణకుమార్, మద్రిస్వామి, అధికార ప్రతినిధులు పోతుల కేశవరెడ్డి, హెచ్‌డి కొల్లాపురప్ప, ఖాజాహుస్సేన్, కాయల అనిల్ కుమార్ యాదవ్, ఆనంద్, భూలక్ష్మి, కార్యనిర్వాహక కార్యదర్శులు కంఠా దేవి, ఎస్ ఆనంద్ గోపాల్, రవి, కార్యదర్శులు కొనంకిగంగారం, కెఎన్ జీవిత, ఎస్ వేణుగోపాల్, చవ్వా కులశేఖరరెడ్డి, ప్రకాష్, కోశాధికారి మహబూబ్ బాషా, మీడియా కో-ఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి నాయుడులు పాల్గొన్నారు.

# టీచర్ ఉద్యోగాల భర్తీ ఇష్టం లేకనే జగన్ రెడ్డి పూటకో వేషం!

## పోతుల లక్ష్మీనరసింహులు

## ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్




అనంతపురం, కదిలించే వార్త, జులై 29 :

మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మెగా డీఎస్సీ పై చేస్తున్న ఆరోపణలు పై ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు స్పందిస్తూ తెలుగుదేశం హయాంలో ఇప్పటివరకు నిర్వహించిన 14 డీఎస్సీల ద్వారా 1,96,619 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. 2024 ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం చంద్రబాబు నాయుడు తన తొలి సంతకం ఈ ఫైలుపైనే చేసి 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ను ప్రకటించారని, టీచర్ ఉద్యోగాలు ఇవ్వడం ఇష్టం లేని జగన్ రెడ్డి అండ్ కో ఎన్నో కేసులు వేసినా మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఈ మెగా డీఎస్సీ ప్రక్రియను కేవలం 148 రోజుల్లోనే అత్యంత పారదర్శకంగా పూర్తి చేయడం జరిగిందని, ఇది ఒక రికార్డు అని అన్నారు. కేవలం రెగ్యులర్ పోస్టులే కాకుండా, ప్రత్యేక కేటగిరీల కోసం లిమిటెడ్ (9,706) మరియు స్పెషల్ డీఎస్సీలను (7,101) కూడా నిర్వహించిన ఘనత టీడీపీ ప్రభుత్వం ది అని అన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకే ఉపాధ్యాయులపై తీవ్ర పనిభారాన్ని మోపిన, తరగతుల విలీనానికి సంబంధించిన జీవో-117ను రద్దు చేసి ఉపాధ్యాయులకు ఊరటనిచ్చారని, ఉపాధ్యాయులకు ప్రతి నెలా ఒకటో తారీఖునే జీతాలు అందేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయులపై కక్షసాధింపుగా పెట్టిన అక్రమ కేసులను కూటమి ప్రభుత్వం రాగానే ఎత్తివేసిందని., ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లకు గంటకు 150 ఉన్నదానిని 375 కు పెంచడం ద్వారా గౌరవ వేతనాన్ని నెలకు గరిష్టంగా రూ.27,500 అందుతోందని తెలిపారు. అనేక యాప్ లను తొలగించి 'లీప్' (రాజూర్రా) యాప్ ద్వారా అన్ని వివరాలు ఒకే చోట ఉండేలా పారదర్శకతను తెచ్చారు.వైఎస్ జగన్ 2019 ఎన్నికలకు ముందు ప్రతిఏటా డీఎస్సీ ఇస్తామని నిరుద్యోగులను నమ్మించి, అధికారం చేపట్టిన 4 సంవత్సరాల 9 నెలల పాటు మోసం చేసి, చివరికి ఎన్నికలకు రెండు నెలల ముందు కేవలం 6,100 పోస్టులతో సరిపెట్టారని గుర్తు చేశారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం నాణ్యమైన విద్యలో ఏపీ 3వ స్థానం నుండి 19వ స్థానానికి పడిపోవడానికి గత ప్రభుత్వ తుగ్లక్ విధానాలే కారణమని అన్నారు. 2013 నాటి అప్రెంటిస్ విధానాన్ని తెచ్చి, ఉపాధ్యాయులకు పే స్కేల్ కాకుండా రెండేళ్లపాటు కేవలం గౌరవ వేతనంతో సరిపెట్టి తీవ్రంగా వంచించారని, శాంతియుతంగా నిరసన తెలిపిన ఉపాధ్యాయులపై విజయవాడలో లాఠీచార్జ్ చేయించడం, అర్ధరాత్రి సమయాల్లో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి నోటు పుస్తకాలు తనిఖీ చేయాలని ఒత్తిడి చేయడం వంటి వేధింపులకు గురిచేశారని గుర్తు చేశారు.కొత్తగా టీచర్ ఉద్యోగాలు ఇవ్వడం జగన్ రెడ్డి కి ఇష్టం లేకనే మొదట కేసులు తో ఆపాలని ప్రయత్నించారని, తరువాత శాప్ చైర్మన్ పై తప్పుడు ఆరోపణలు చేశారని ఆయన చర్చకు రమ్మనడంతో మూడు నెలలు ఇంట్లో ఉండి, ఇప్పుడే +వల్ల నీట్ పేపర్ లీకేజీ కి మద్దతు ఇవ్వడం తో ఇప్పుడు డీఎస్సీ పేపర్ లీక్ అయ్యిందని పరీక్ష జరిగిన సంవత్సరం తర్వాత తప్పుడు ఆరోపణలు చేస్తూ పూటకో వేషం వేస్తున్నారని అన్నారు. ప్రజలు, నిరుద్యోగులు అంతా గమనిస్తున్నారని అన్నారు.

**పోతుల లక్ష్మీనరసింహులు, ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్**

# కుందుర్పి మండలంలో.. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు రేపటి కార్యక్రమాలు




కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, జులై 29 :ఉదయం 09:00 గంటలకువడ్డిపాళ్యం గ్రామం విద్యాచక్రం కింద విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ అనంతరం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఉదయం 11:30 గంటలకుమాలయనూరు గ్రామం విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ అనంతరం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం మధ్యాహ్నం 01:30 గంటలకునిజవల్లి గ్రామం విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ అనంతరం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం.

# శరవేగంగా జరుగుతున్న తారు రోడ్డు పనులు

## - ఎమ్మెల్యే అమిలినేని చొరవతో అందుబాటులోకి రానున్న కళ్యాణదుర్గం నుంచి బొమ్మగానిపల్లి రోడ్డు





కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, జులై 29 :

వైసీపీ ప్రభుత్వం హయాంలో కేవలం కంకర తోలి వదిలేయడంతో ఆ రహదారి వెంట వెళ్ళాలి అంటే భయం గుప్పిట్లో ప్రయాణం చేయాల్సి వచ్చేది. ఎన్నో సార్లు మంత్రి చెప్పారు అదిగో ఇదిగో అంటూ కానీ ఏనాడు రోడ్డు పూర్తి చేయాలన్న ఆలోచన కానీ వాటిని పట్టించుకున్న పాపాన పోలేదు..మంకెందుకులే అనుకుందో లేక ఆ రోడ్డు వేస్తే మనకేమి లాభం అనుకుందో మరి ఐదేళ్లు చెప్పడంతోనే గడిపేసి చివరకు నియోజకవర్గమే మార్చేసి వెళ్ళిపోయింది..కళ్యాణదుర్గం నుంచి బొమ్మగానిపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తికాక ఎన్నో ఏళ్లుగా నరక ప్రయాణం అనుభవిస్తున్న అనేక గ్రామాల ప్రజలకు ఎమ్మెల్యే అమిలినేని చొరవతో నేడు రహదారులు చక చక నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్నాయి.. నాణ్యతతో పాటు, శరవేగంగా పనులు చేస్తుండటంతో ఆయా గ్రామాల నుంచి నిత్యం ప్రయాణించే ప్రజలు, వాహనదారులు సంతోషంతో పాటు ఎమ్మెల్యే పనితీరుకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు

# ధర్మవరంలో ఘనంగా ప్రారంభమైన సంత్ గురు రవిదాస్ సంకల్ప్ అభియాన్.--

**ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఘనంగా బీజేపీ అసెంబ్లీ సంస్థాగత సమావేశం--**

**ప్రతి కార్యకర్త ప్రజల్లో ఉండాలి... ప్రతి బూత్ బీజేపీకి విజయ ద్వారం కావాలి--**

**కార్యకర్తలే బీజేపీ బలం... బూత్ స్థాయి నుంచే విజయానికి పునాది వేయాలి--**

**ప్రతి అర్హుడికి ఓటు హక్కు... ప్రతి బూత్‌లో బీజేపీ విజయం లక్ష్యం--**

**జాతీయ నాయకత్వ అనుభవాన్ని ధర్మవరం అభివృద్ధికి వినియోగిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్--**

**మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో అభివృద్ధి... కార్యకర్తల కృషితో బీజేపీ మరింత బలోపేతం --**

**------------ బీజేపీ నాయకులు....**






ధర్మవరం, కదిలించే వార్త, జూలై 29:-- ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో బుధవారం ముందుగా "సంత్ గురు రవిదాస్ సంకల్ప్ అభియాన్" ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ సంస్థాగత సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాలకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జెల్లి మధుసూదన్, బీజేపీ శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ కునిగిరి నీలకంఠ ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ నాయకులు, బూత్ అధ్యక్షులు, బీఎల్‌ఏలు, శక్తికేంద్రాల ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ముందుగా నిర్వహించిన సంత్ గురు రవిదాస్ సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, సామాజిక సమానత్వానికి, మానవత్వానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడు సంత్ గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి సందర్భంగా భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జూలై 29 గురుపౌర్ణమి నుంచి ఫిబ్రవరి 10, 2027 వరకు "సంత్ రవిదాస్ సంకల్ప్ అభియాన్" నిర్వహించబడుతుందని తెలిపారు. సంత్ గురు రవిదాస్ ఒక సాధారణ కుటుంబంలో జన్మించి, తన భక్తి, ఆధ్యాత్మికత, సంస్కరణల ద్వారా సమాజంలో నెలకొన్న కుల వివక్ష, అంటరానితనం, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని కొనియాడారు. కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా ప్రతి మనిషి సమానుడేననే సందేశాన్ని ప్రపంచానికి అందించిన మహోన్నత వ్యక్తిగా ఆయనను అభివర్ణించారు. ప్రేమ, భక్తి, జ్ఞానం, సేవాభావం ద్వారానే సమాజంలో శాశ్వత మార్పు సాధ్యమని ఆయన బోధించారని పేర్కొన్నారు.

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సైతం సంత్ గురు రవిదాస్ బోధనల నుంచి ప్రేరణ పొందినట్లు పేర్కొన్న విషయాన్ని గుర్తుచేస్తూ, ఆయన చూపిన సామాజిక న్యాయం, సమానత్వం, సోదరభావం ప్రతి భారతీయుడికి ఆదర్శమని అన్నారు. ఈ సంకల్ప్ అభియాన్‌లో భాగంగా గ్రామాలు, దళితవాడలు, విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు, సదస్సులు, చర్చాగోష్టులు, భజనలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆయన సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమరస సమాజ నిర్మాణమే ఈ అభియాన్ ప్రధాన లక్ష్యమని వివరించారు.

అనంతరం జరిగిన ధర్మవరం అసెంబ్లీ బీజేపీ సంస్థాగత సమావేశంలో వారు మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ దేశంలో అత్యంత క్రమశిక్షణ కలిగిన సంస్థాగత పార్టీ అని, పార్టీ బలోపేతానికి కార్యకర్తలే ప్రధాన బలం అని అన్నారు. గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎస్ఐఆర్ (రాజూవషఖుశ్రీ ×త్వఅంఱజవ =వజఱంఱశీఅ), బీఎల్ఏ--2 కార్యక్రమాలపై వారు విస్తృతంగా వివరణ ఇచ్చారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ అత్యంత కీలకమని, బీజేపీ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా చూడాలని, కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయించేందుకు ప్రత్యేకంగా కృషి చేయాలని తెలిపారు. అలాగే మరణించిన వారి పేర్లు, డూప్లికేట్ పేర్లు, తప్పులు ఉన్న నమోదులను గుర్తించి చట్టబద్ధంగా సవరించేలా ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని వివరించారు. కొత్త ఓటరు జాబితా విడుదలైన అనంతరం ప్రతి బూత్ స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, పార్టీకి అనుకూలమైన ప్రతి ఓటరుతో ప్రత్యక్ష సంబంధాలు ఏర్పరచుకోవాలని సూచించారు. ప్రతి బూత్‌ను బీజేపీకి బలమైన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు బూత్ కమిటీలను మరింత చురుకుగా పనిచేయించాలని, ప్రతి గ్రామంలో పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి ఎంతో కీలకమని, ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతమే విజయానికి పునాది అవుతుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించుకోవాలని అన్నారు. గ్రామస్థాయిలో కొత్త నాయకత్వాన్ని తయారు చేయడం, యువత, మహిళలు, రైతులు, వివిధ వర్గాలను పార్టీతో అనుసంధానం చేయడం ద్వారా బీజేపీని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. సత్యకుమార్ యాదవ్ గారు కేవలం ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మాత్రమే కాదని, భారతీయ జనతా పార్టీలో జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వహించి పార్టీ కోసం ఎంతోకాలం సేవలందించిన నాయకుడని కొనియాడారు. అలాంటి అనుభవజ్ఞుడైన నాయకుడు ధర్మవరం నుంచి పోటీ చేసి ప్రజల ఆశీర్వాదంతో ఘనవిజయం సాధించి, రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టడం ధర్మవరం ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని వారు తెలిపారు. ఆరోగ్యం, విద్య, మౌలిక వసతులు, సంక్షేమం, రహదారులు, తాగునీరు, ప్రభుత్వ సేవల మెరుగుదల వంటి అనేక రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను వెంటనే పరిష్కరించే ప్రజానాయకుడిగా మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. ప్రతి బీజేపీ కార్యకర్త మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మరియు రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజల విశ్వాసమే పార్టీ విజయానికి బలమని, క్రమశిక్షణ, సేవాభావం, సమన్వయంతో పనిచేస్తే ధర్మవరం నియోజకవర్గంలో బీజేపీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్, బిజెపి జిల్లా ఇన్చార్జ్ కునిగిరి నీలకంఠ, జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేషు, బిఎల్ఎ1 ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ యాదవ్, పట్టణ మండలాల అధ్యక్షులు జింక చంద్రశేఖర్, దేవర రామ్మోహన్, అంజన్ రెడ్డి, ఆకులేటి భాస్కర్, బూత్ అధ్యక్షులు, బీఎల్ఏలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండేళ్లలో ఒక కుటుంబానికి రూ.7.60లక్షల లబ్ధి జరిగింది

**మా ప్రభుత్వం అందించే సంక్షేమానికి ఇంతకన్న నిదర్శనం ఏం కావాలి**

**2ఏళ్ల నమ్మకం - అభివృద్ధి - సంక్షేమం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**రాప్తాడులో ఇంటింటా ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే సునీత**


**గురుపౌర్ణమి సందర్భంగా సాయినాథుని ఆలయంలో పూజలు**

**పండమేరు, సనప రేణుక ఎలమ్మ ఆలయాలకు రూ.4కోట్లు మంజూరు**





రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, జులై 29 :రెండేళ్లలో కేవలం 2పథకాలకే ఒక కుటుంబానికి రూ.7.60లక్షలు, మరో కుటుంబానికి రూ.4.12లక్షలు అందించామని.. ఈ ప్రభుత్వం అందించే సంక్షేమానికి ఇంత కంటే నిదర్శనం ఏం కావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వైసీపీని ప్రశ్నించారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో కూటమి ప్రభుత్వం 2ఏళ్ల నమ్మకం - అభివృద్ధి - సంక్షేమం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రాప్తాడుకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు కూటమి నాయకులు, పార్టీ శ్రేణులతో పాటు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ముందుగా గురుపౌర్ణమి సందర్భంగా ఆమె సాయినాథుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబాను దర్శించుకుని ఆలయంలో కాసేపు గడిపారు. అనంతరం బీసీ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. స్థానికంగా ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. గుడ్లు, పౌష్టికాహారం ఎలా అందుతోందని ఆరా తీశారు. పిల్లలు ఎంత మంది ఉన్నారు.. ఎవరెవరికి ఏమి ఇస్తున్నారన్నది తెలుసుకున్నారు. ఆ తర్వాత ఇంటింటికీ కూడా రెండేళ్లలో చేసిన కార్యక్రమాలను వివరించారు. ఈ క్రమంలో రెండు కుటుంబాల వారు తమకు అందిన పథకాల గురించి వివరించడంతో ఎమ్మెల్యే సునీత ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దండు నాగేంద్రమ్మ తల్లి వట్టే రామక్క అనారోగ్యంతో, వయసు రీత్యా మంచానికి పరిమితమవగా ఆమెకు ప్రతి నెల 15 వేల రూపాయలు, దండు నాగేంద్రమ్మ కుమారుడు దండు జగన్ మతిస్థిమితం లేకపోవడంతో ప్రతి నెల 15 వేల రూపాయలు ప్రకారం ఇద్దరికీ కలిపి ఒక సంవత్సరానికి 3లక్షల 60 వేల రూపాయలు ప్రకారం రెండేళ్లలో 7లక్షల 20వేలు అందిందన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ ప్రతి సంవత్సరం 20 వేల ప్రకారం రెండేళ్లలో 40వేలు ఇలా మొత్తం రూ.7.60లక్షలు లబ్ధి చేకూరిందని స్థానిక నాయకులు తెలిపారు. అలాగే వరలక్ష్మి కుమారుడు ప్రణవ్ పుట్టుకతోనే వైకల్యంతో జన్మించగా ఆ అబ్బాయికి ప్రతి నెల 15 వేలు చొప్పున సంవత్సరానికి 1లక్ష 80 వేలు.. ఈ రెండేళ్లలో 3లక్షల 60వేల రూపాయలు, కుటుంబంలో ఇద్దరు పిల్లలుండగా తల్లికి వందనం కింద 26వేలు చొప్పున అనగా రెండేళ్లకు 52 వేల రూపాయలు ప్రకారం మొత్తం రూ.4.12లక్షల లబ్ధి చేకూరిందన్నారు. తమ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలన్నారు. మేము మాటలు చెప్పమని.. నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్టు చెప్పారు. రాప్తాడు సమీపంలో జాకీ స్థానంలో రేమాండ్స్ పరిశ్రమను తీసుకొచ్చామన్నారు. త్వరలోనే మార్కెట్ యార్డును కూడా నిర్మించనున్నట్టు చెప్పారు. అలాగే శ్రీ పండమేరు వెంకటరమణ స్వామి దేవస్థానం అభివృద్ధికి 2కోట్ల 86లక్షలు, ఆత్మకూరు మండలం సనప గ్రామంలో రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి 1కోటి 14లక్షలు దేవదాయ శాఖ నుంచి మొత్తం 4కోట్లు నిధులు మంజూరైనట్టు చెప్పారు. ఇందులో 20 శాతం నిధులు ఆయా దేవాలయాలనుంచి చెల్లించాల్సి ఉంటుందని.. దాతలు సహకరించి ముందుకు రావాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710